జగనన్న పాలనలో పేదరికం దూరం


కుంకలమర్రు ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి యడం బాలాజీ


అంబేడ్కర్ కాలనీ ప్రజలతో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

- బాబు హామీలన్నీ నీటి మూటలే
- కుంకలమర్రు ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

కుంకలమర్రు (కారంచేడు): స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన మన రాష్ట్ర ప్రగతి కేవలం జగనన్న పాలనలోనే సాధ్యమైందని, జననేత పాలనలోనే గ్రామాల్లో పేదరికం నిర్మూలనవుతోందని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. మంగళవారం రాత్రి ఆయన మండలంలోని కుంకలమర్రు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో మాట్లాడారు. పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్ ఆధ్వర్యంలో కారంచేడు నుంచి గ్రామంలోని ఆయనకు మహిళలు మేళతాళాలతో పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలన సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయన్నారు. మళ్లీ ఎన్నికలు వచ్చే సరికి ఆచరణ సాధ్యం కాని హామీలను ప్రకటించి నేను అది చేస్తాను.. ఇది చేస్తానని చెప్పడంతో ప్రజలు విస్తుబోతున్నారన్నారు. చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమిల హామీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కానీ జగనన్న మాత్రం ప్రజల సంక్షేమమే మా లక్ష్యంగా పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలు ఎక్కడికి వెళ్ళినా జగనన్న పాలనకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కూటమి మోసగాళ్లకు మీరంతా తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మీరందరూ ఎంపీగా నందిగం సురేష్‌కు, ఎమ్మెల్యేగా నాకు ఫ్యాను గుర్తుపై మీ పవిత్రమైన ఓటు ముద్రను వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత జగనన్న పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, జువ్వా శివరామప్రసాద్, మండల పార్టీ కన్వీనర్ దండా చౌదరిబాబు, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్ అహ్మద్, గోగినేని సతీష్‌బాబు, గోగినేని బుల్లెబ్బాయి, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, యార్లగడ్డ పాపారావు, కొడాలి ధర్మానందరావు, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు, మార్టూరు, పర్చూరు, యద్దనపూడి గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

మన పాలనలోనే అన్ని వర్గాల అభ్యున్నతి

కారంచేడు: గతంలో ఎన్నడూ లేని విధంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి మన జగనన్న పాలనలోనే సాధ్యమైందని పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రం కారంచేడు అంబేడ్కర్ నగర్ కాలనీ, పాత మాలపల్లి ప్రాంతాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. చీరాలలోని ఆయన క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అన్ని రంగాల్లో రాణించడంతో పాటు, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలు కేవలం జగనన్న పాలనలోనే అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వం ధనికుల ప్రభుత్వంగా పేరొందిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో అందరికీ సమాన పథకాలు అందుతున్నాయన్నారు. 50 కుటుంబాలకు చెందిన కార్యకర్తలు నీ వెంటే మేము అన్న స్లోగన్‌తో ముందుకు వెళ్తామని వారన్నారు. కార్యక్రమంలో నూతలపాటి జోనేష్, బడుగు విజయ్‌కుమార్, నూతలపాటి నాగరాజు, కే రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌తో వలంటీర్లు

15 మంది వలంటీర్లు రాజీనామా

వేటపాలెం: మండలం పరిధిలోని దేశాయిపేట, రామన్నపేట పంచాయతీ పరిధిలోని 15 మంది వలంటీర్లు తమ పదవులకు మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను సూపరింటెండెంట్ శర్మకి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కారాలయంలో అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ కలసి తమ మద్దతు ప్రకటించారు. పార్టీ గెలుపుకోసం తమ వంతు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో లేళ్ల శ్రీధర్, బొడ్డు సుబ్బారావు, దంతం హనుమంతరావు ఉన్నారు.

హనిమిరెడ్డిని ఆశీర్వదించండి

- ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి

అద్దంకి: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అద్దంకిలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన భార్య పానెం ఆదిలక్ష్మి ఓటర్లను కోరారు. ఆమె మంగళవారం పట్టణంలోని 16 వార్డులో మున్సిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ అనంతలక్ష్మి, కౌన్సిలర్లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ఒక్కసారి హనిమిరెడ్డికి అవకాశం ఇచ్చి చూడండని చెప్పారు. ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ముందుకు సాగారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు జరిగిన మేలును వివరించారు. ఈసారి మళ్లీ వైఎస్సార్ సీపీని రాష్ట్రంలో అద్దంకిలో గెలింపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాసేవ కోసమే ఆయన రాజకీయాల్లోకి వచ్చారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలతో వచ్చాడన్నారు. గెలిచిన తరువాత అద్దంకిలో మునుపెన్నడూ చూడని విధంగా పెద్దల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారడని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు కొద్ది రోజుల్లో ఎన్నికల సమీపిస్తున్నందున ప్రతి ఓటును మన వైపుకు తిప్పుకునే విధంగా చూడాలన్నారు. ప్రచార కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సోని తదితరులు ఉన్నారు.


చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో ప్రచారం చేస్తున్న ఆదిలక్ష్మి

జే.పంగులూరు: మండల పరిధిలోని జకవరం గ్రామంలో హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనకవరం ఎంపీటీసీ సభ్యురాలు గుర్రం కళ్యాణం, కొండమూరు సర్పంచ్ శివకుమారి పానెం ఆదిలక్ష్మికి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాకప్పి సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ స్వయంపు హనుమంతురావు, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, నాయకులు గుర్రం దేవేంద్ర, తల్లపనేని వేణు, పిడుగు వెంకట్రావు, అక్కిరెడ్డి శివనాగిరెడ్డి, గుర్రం రామకృష్ణ, గుర్రంరాజు, పుల్లెల బాలకృష్ణ, రాఘవయ్య, శ్రీను, గోపి, పోతురాజు, గంధం నతానియేలు తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో వైఎస్సార్ సీపీ విజయం తథ్యం

- మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకుడు ఆదెన్న

చీరాల టౌన్: రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మళ్లీ అధికారం కట్టబెట్టేందుకు ప్రజలందరు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే, చీరాల నియోజకవర్గ పరిశీలకుడు కసుకుర్తి ఆదెన్న అన్నారు. మంగళవారం చీరాలలోని పలువార్డుల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల కష్టాలను తీర్చేలా మేనిఫెస్టో తయారుచేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు.

ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలను కళ్లారా చూసిన జగన్ 2019లో సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి పేద ప్రజల సంక్షేమానికి నిత్యం కృషి చేశాడన్నారు. నవరత్నాల పథకాలతో అన్నీ వర్గాల ప్రజలకు ఎనలేని మేలు చేసి ఇచ్చిన ప్రతీ హామీ కంటే అదనంగా పథకాలు, అభివద్ధి అందించిన ఏకైక సీఎంగా చరిత్ర గడించారన్నారు. గడిచిన ఐదేళ్లలో కరోనా కష్టకాలంలో రాష్ట్ర ప్రజలను ఆదుకోవడంతో పాటు నేను ఉన్నానని భరోసా కల్పించి ఆర్థిక లోటు ఉన్నప్పటికి పథకాలు అందించి ప్రజలను అక్కున చేర్చుకున్నారన్నారు. గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడం, మౌలిక వసదులు కల్పించి పారిశ్రామికంగా రాష్ట్రాన్ని ముందంజలో నిలిపారన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆదెన్న

చంద్రబాబుకు ఈ ఎన్నికలే ఆఖరు..

టీడీపీ కూటమి రూపొందించిన మేనిఫెస్టో వైఎస్సార్ సీపీ పథకాలను కాపీ కొట్టినట్టుగా ఉందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన చంద్రబాబుకు ఈ ఎన్నికలే ఆఖరి ఎన్నికలు అవుతాయన్నారు. కల్లబొల్లి హామీలను అధికారం చేపట్టుకోవచ్చనే లక్ష్యంతో అమలుకు నోచుకోని హామీలను రూపొందించిన ఘనత చంద్రబాబు అండ్ టీమ్‌కే దక్కిందన్నారు. అమలు చేయని హామీలు ఎన్నిచ్చినా చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలేదని చెప్పారు. చీరాల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ గెలుపు నల్లేరుపై నడకేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ప్రణాళికాబద్ధంగా పనిచేయడంతో చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురుతుందన్నారు.

చేనేతల సంక్షేమానికి పెద్దపీట


ఇంటింటి ప్రచారంలో కరణం గీత, గోరంట్ల సుధారాణి

- ఎన్నికల ప్రచారంలో కరణం కుటుంబ సభ్యులు

వేటపాలెం: రాష్ట్రంలో చేనేతల సంక్షేమానికి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని చీరాల వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం కుమార్తె గోరంట్ల సుధారాణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దేశాయిపేట పంచాయతీ నూలుమిల్లు ప్రాంతంలో కరణం వెంకటేష్‌కి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. వీరికి మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేతలు తమ కాళ్లపై తాము నిలబడాలనే సంకల్పంతో పెట్టుబడి కింద ఏడాదికి రూ. 24 వేలు సీఎం జగన్ అందిస్తున్నారని గుర్తుచేశారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మీ, మండల ఇన్‌చార్జి లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతరావు, మాజీ ఎంపీపీ చల్లా జనార్దన్, కర్ణ లక్ష్మరావు, బట్ట శ్రీను, రాంబాబు, వెంకటేశ్వరరావు, పాపారావు, గట్టు నాగేశ్వరరావు, బండారు విజయ్, అనిల్, కొలుకుల శ్రీనివసరావు, బుద్ధి రవి, కర్ణ ప్రసాద్, మల్లెల లలిత, రాజశేఖర్, వైష్ణవి, గోలి స్వాతి, మార్పు బాలే, వాసిమళ్ల బ్రదర్స్ పాల్గొన్నారు.

పర్చూరులో టీడీపీకి భారీ షాక్


మార్టూరులో ప్రచారం చేస్తున్న లక్ష్మి, సోదరుడు లక్ష్మి దీపక్


యడం హరిత సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు

పర్చూరు (చినగంజాం): పర్చూరులో టీడీపీకి భారీ షాక్ తగిలింది. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ యడం బాలాజీ సతీమణి హరిత సమక్షంలో గ్రామానికి చెందిన 15 టీడీపీ కుటుంబాలు వారు వైఎస్సార్ సీపీలోకి చేరారు. యడం హరిత వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంగళవారం పర్చూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు పార్టీలో చేరారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని యడం హరిత అభ్యర్థించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో బాలాజీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో లగడపాటి నాగరాజు, లగడపాటి లక్ష్మీశ్రావణి, షేక్ బాజీ, దేవరకొండ సురేష్, మాధవి, షేక్ మస్తాన్‌వలి, నారాయణ, ఏసుదాసు, ముత్యాల బాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, షేక్ బేకరి బాజి, షేక్ మస్తాన్ వలి, షేక్ రఫీ, షేక్ అమరుల్లా, బీ రాయుడు, బిస్కెట్ మస్తాన్, షేక్ దరియా హుస్సేన్, సమ్మెట రెడ్డి, వై సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: స్థానిక ముస్లిం కాలనీలో తన సోదరుడు లక్ష్మి దీపక్‌తో కలిసి మంగళవారం యడం బాలాజి సోదరి యడం లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు తయారు చేసిన 100 అడుగుల పొడవు గల వైఎస్సార్ సీపీ జండాను స్థానిక నాయకులతో కలిసి ఆమె ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా శాంతిబాయి, భుక్యా సునీతాబాయి, ఉప సర్పంచి కాకోలు రామారావు, మండల కన్వీనరు పఠాన్ కాలేషా వలి, రిజ్వానా బేగం, అబ్దుల్ రహీమ్, కొండ మస్తాన్, గడ్డం మస్తాన్ వలి, సులేమాన్, రాజు నాయక్, గర్నెపూడి రవిచంద్, వీరయ్య, బండి రామయ్య, అట్లూరి జాన్ పాల్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరిక


కొరిశపాడులో వైఎస్సార్ సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు


వైఎస్సార్ సీపీలోకి చేరిన జమ్ములమడక కాలనీ వాసులు

బల్లికురవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలనకు గ్రామాల వారీగా యువత, బడుగు బలహీన వర్గాలు ఆకర్షితులవుతున్నారని ఆ పార్టీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడిడ్ సోదరుడు నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెలమవారిపాలెం పంచాయతీలోని కె.జమ్ములమడక ఎస్సీ కాలనీలో 20 కుటుంబాలు గ్రామ సర్పంచ్ నూనే ప్రభుదాసు మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్ ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైస్సార్‌సీపీ లోకి చేరారు పార్టీలో చేరిన వారిలో నూనె పిలుపు, చిన ఇశ్రాయేలు, ఆశీర్వాదం, పున్నయ్య, రామయ్య కోటేశ్వరరావు, సుబ్బారావు, మోషే, మునసయ్య తదితరలు ఉన్నారు.

మేదరమెట్ల: వైఎస్సార్ సీపీ నాయకుడు రత్నారెడ్డి ఆధ్వర్యంలో తమ్మవరం మాజీ సర్పంచ్ బాలం శ్రీరాములు, వెంకటేశ్వర్లు, బ్రహ్మం, చిన్నోడు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు.


ఐక్యంగా ఉండి సీఎం జగన్‌ను గెలిపించాలి

పర్చూరు (చిన్నగంజాం): గ్రామ ప్రజలంతా ఐకమత్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ తిరిగి సీఎంగా చేసుకోవాలని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని చెరుకూరు గ్రామంలో గ్రామ ప్రజలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి అమలు చేసిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీని, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథం బాబు పర్చూరు ఎంపీపీ మేక ఆనంద్ కుమారి, యద్దనపూడి హరిప్రసాద్, గ్రామ సర్పంచ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మాధవరావు, రామనాథంబాబు


ఉద్యోగ విరమణ జీవితంలో ఒక భాగం

మార్టూరు: ప్రతి ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రం యద్దనపూడి లైబ్రేరియన్‌గా మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన గుడిపాటి శ్రీనివాసరావుకు అధికారులు స్థానికులు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి డిప్యూటీ లైబ్రరీయన్ బి కోటేశ్వరి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఏ ప్రసాద్ సాంసన్ ఏ ఆచార్యులు పాల్గొన్నారు.


శ్రీనివాసరావు దంపతులను సత్కరిస్తున్న అతిథులు

మళ్లీ జగనన్నే రావాలి

అద్దంకి రూరల్: సంక్షేమపాలన కోసం మళ్లీ జగనన్ననే గెలిపించుకోవాలని సంతమాగులూరు వైఎస్సార్ సీపీ కన్వీనర్ కై పు మహేష్‌రెడ్డి సతీమతి సుష్మ మంగళవారం రాత్రి మండలం వెల్లలచెరువు గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ హనిమిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సంతమాగులూరు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పథకాలు వివరిస్తున్న కైపు సుష్మ

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases:
Name and address of the candidate : **CHINNA HANIMIREDDY PANEM**
Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
(Independent candidates should write "Independent" here)
Name of Election: **LEGISLATIVE ASSEMBLY GENERAL ELECTION-2024**
Name of Constituency: **105 - Addanki Assembly Constituency.**

I, **CHINNA HANIMIREDDY PANEM** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

SL No	Pending Criminal Cases			Details About Cases on Convicting For Criminal Offences	
	Name Of Court	Case No. and Status of case	Section(s) of Acts Concerned and brief description of offence (S)	Name Of Court & date (S) of order (S)	Description of offence (S) & punishment imposed
1	**NOT APPLICABLE**	**FIR No. 772/2022, PS : Nallapadu Police Station, Guntur STATUS : Under investigation**	**U/Sections 420, 448, 427, 506 r/w 34 of Indian Penal Code, 1860. Brief description: Prior to 24-07-2022 the candidate purchased plot from one Gurram Usha Rani w/o Nageswararao of Chandramouli Nagar, Guntur in Usha Smart City Valley Apartment and made an agreement with her without paying the remaining amount. The Candidate and some others trespassed in the disputed Bindhu Block and destroyed the walls and when questioned them they threatened her with dire consequences and the complaint gave a report and the same was registered as above crime no. 772/2022**	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**
2	**Metropalitan Magistrate Kukatpally Hyderabad**	**STC No. 502 of 2022 pending before XV addl. U/Section 138 NI ACT. Brief Description: Dishonour Of Cheqe.**	**U/Sections 138 of NI ACT. Brief Description : Dishonour of Cheque**	**NOT APPLICABLE**	**NOT APPLICABLE**

SD/- CHINNA HANIMIREDDY PANEM
105 - ADDANKI ASSEMBLY CONSTITUENCY, ANDHRA PRADESH.